महर्षि दयानन्द सरस्वती ने आर्यसमाज की स्थापना एप्रिल, १८७५ में की थी। सन् १८८३ में उनका देहावसान हो गया। केवल आठ वर्ष वे आर्यसमाज के मार्ग का प्रदर्शन कर सके। आर्यसमाज के इतिहास में इन आठ वर्षों का बहुत महत्त्व है। इस काल में आर्यसमाज एक क्रान्तिकारी संस्था थी। तब उसके पास कोई धन-सम्पत्ति नहीं थी। लोगों में प्रचलित अन्धविश्वासों तथा सामाजिक कुरीतियों का उस द्वारा खण्डन किया जाता था, ऊँच-नीच और छूत-अछूत के विरुद्ध आवाज उठायी जाती थी और स्त्री शिक्षा, विधवा विवाह, अछूतोद्धार आदि के लिए प्रयत्न किया जाता था। जो लोग उस समय आर्यसमाज के पदाधिकारी व सभासद् बने, वे वस्तुतः अत्यन्त साहसी थे। उन्हें जात-बिरादरी से बहिष्कृत किया गया, उन पर हमले भी किये गए, पर उन्होंने आर्यसमाज के कार्य में शिथिलता नहीं आने दी। ऐसे कर्मठ व्यक्तियों का ही यह कर्तृत्व था कि सन् १८८३ तक ८५ से भी अधिक आर्यसमाज भारत के विभिन्न नगरों में स्थापित हो गए थे और केवल दो साल बाद उनकी संख्या २०० तक पहुँच गयी थी। वर्तमान समय में भारत तथा विदेशों में ५००० के लगभग आर्यसमाज विद्यमान हैं। यह कितना महान् कार्य है, जो आर्य संन्यासियों, विद्वानों, उपदेशकों तथा सर्वसाधारण आर्य सभासदों के प्रयत्न से सम्पादित हुआ है। इस इतिहास में हमें इसी पर प्रकाश डालना है, और साथ ही उस मार्ग को भी प्रदर्शित करना है जिस पर चलकर आर्यसमाज की स्थापना के महान् उद्देश्य को पूरा किया जा सकता है।

-గత సంచిక తరువాయి భాగము...

# జీవన కళ

త్రివేణి సంగమము-ఆస్తికత యొక్క ప్రవాహము

-దేవరకొండ దత్తాత్రేయ

3) జగత్‌కర్త పరమేశ్వరుడు ఈ కారణ ప్రకృతితో జగత్తును సృష్టించి, అందులో తన అత్యద్భుత కళాకౌశలముతో మానవ శరీరములను నిర్మించి, అందులో జీవాత్మలను ప్రతిష్ఠించెను. ఈ విధముగ మన జీవన జ్యోతిని వెలిగించిన జగత్ పితా-పరమే శ్వరుని అస్తిత్వము మరియు మహత్వమును గూర్చి మరికొంత విచారించుకొం దాము.

**"అన్తి సన్తి న జహాత్యన్తి సంతిం న పశ్యతి ।**
**దేవస్య పశ్యకావ్యం న మామర న జీర్యతి ॥"**

-అథర్వ 10-8-32

ఆ ప్రియతమ ప్రభువే మన ఆత్మకు ఆధారం. మనము అతనిని విడిచి ఉండ లేము. అతని విడిచి ఉండవలెనను కొనినను అతడు మనలను ఒక్క క్షణం కూడా విడిచి పెట్టడు. మనము అతనిని మరిచి పోదాము అనుకొనినను అతడు మనలను ఒక్క క్షణం కూడా మరిచి యుండడు. అతడు మనంతటవ వ్యాపించియున్నాడు. అతడు మనకు అత్యంత సన్నిహితముగా నున్నాడు. అందువలన అతడు మనకంటికి కనబడడు. ఎట్లయితె కంటి సుర్మా కంటికి కనబడదో !

ప్రియ బంధువులారా ! అతనిని చూడవల యునను కొనుచున్నారా రండి ! మీరు ఈ సృష్టి యొక్క నిర్మాణమును దర్శించండి. ఈ అఖిల విశ్వబ్రహ్మాండము అతని కావ్యము. అనగా అతని గుణ కర్మ కలా కౌశలము చూడటమే, అతనిని చూడటము. అదే అతని సాక్షాత్కారము. కార్యమే కర్తకు సంకేతము. **"ఈశావాస్య మిదం సర్వం"** అతడు సంపూర్ణ జడ-చేతనములలో వ్యాపించి యున్నాడు. అతడు విశ్వములోని అను-అణు వులో రమించుచున్నాడు. ఎచ్చట లేదు అతని శోభ-కాంతి-సౌందర్యముఖి దూరము వెళ్లనవ సరము లేదు. కొంచెము మన శరీర రచనపై విచారింతము.

ఎవడు ఈ శరీరముపై చర్మరూప వస్త్రమును ఆచ్చాదించెను. దీని ఆయువును ఎవడు నిర్ధారణ చేసెను. దీనిలో జీవనమును ఎవరు ఏర్పాటు చేసెను. దాని కొరకు బలమును ఎవడిచ్చెను. ఈ శరీరములో కార్యనిర్వహణ కొరకు మన స్సును ఎవడు నిర్ధారణచేసెను. ఆ మహాకవి కావ్యమును సుదీర్ఘముగ విచారించు కొనవల యును. చివరగా **"కళ"** ఉన్నది, కాబట్టి కళా కారుడు ఉండవలెను. బ్రహ్మాండ రచన ఉన్నది. కావున రచయిత సునిశ్చితమై యున్నది. వ్యవస్థ ఉ న్నచోట, వ్యవస్థాపకుడు తప్పక ఉండును.

కొందరు మిత్రుల భావన మేమనగా, విభిన్న రూపములు గల పంచభూత పరమాణులు పరస్పరము కలిసినపుడు ఈ సృష్టి ఏర్పడును. దీనికి నిర్మాత అవసరమేమి లేదని వాదింతురు.

ఒకానొక తండ్రి కొడుకుల మధ్య ఇటువంటి విషయము పైననే మతభేదము ఏర్పడినది. తండ్రి నాస్తికుడు. కొడుకు ఆస్తికుడు. ఒకరోజు తండ్రి గృహము నుండి బయటికి వెళ్లెను. కొడుకు తండ్రి గదిలో ఒక మేజుపైగల రంగు డబ్బాలను చూచి, ఆ రంగులతో గది గోడలపై వివిధ రూపముల చక్కని పుష్ప రూపములను చిత్రించెను. తండ్రి గదిలోనికి ప్రవేశించి ఆశ్చర్యముతో ఈ చిత్రములను ఎవరు వేసినారని అడిగెను. కొడుకు ఆ రంగు డబ్బాల వైపు చూచుచు, నాన్న గారు ! ఈ టేబుల్ పైన ఉన్న రంగులే సహజముగా వివిధ రూపముతో వెళ్లి ఈ చిత్రములుగా మారినవి అని చెప్పెను. తండ్రి ఆగ్రహముతో, నాకేమి పిచ్చి లేదు, ఈ రంగులు వాటికవే వెళ్లి ఈ చిత్రములుగా ఎట్లు చిత్రింపబడును ? అనెను. అప్పుడు కుమా రుడు, నాన్న గారూ ! మీరు చెప్పుచున్నట్లు. పంచభూతముల అణువులు సహజముగా వాటికవే కలిసి ప్రపంచము ఏర్పడ లేదా ? అట్లే ఈ రంగులు పరస్పరము కలిసి ఈ చిత్రములుగా రూపొందుటలో ఆశ్చర్యమే మున్నది, అని ప్రశ్నించెను. తండ్రికి తర్కబోద జ్ఞానము కలిగించినది.

జడ పదార్థములు సహజముగావాటికవి మిశ్రమును కావు. ఒక చేతన సత్తా తన బుద్ధి చతురతతో వస్తు నిర్మాణమునకు పదార్థము లను తగిన పాళ్లలో కలిపి వస్తు నిర్మాణము చేయును. అదే విధముగా ఈ ప్రపంచ సృష్టిని పరమేశ్వ రుడు ప్రకృతి పదార్థములతో నిర్మించెను.

కొందరు మిత్రులకు సందేహము కలుగు తుంది. ఈశ్వరుడు ఉన్నట్లయితె మన కండ్లకు కనబడవలె గదా ? కనబడని దానిని నమ్మెదెట్లా? (ఇందుకు సమాధానము క్రింది ఉదాహరణ సరిపోతుంది)

ఇద్దరు మిత్రులు ఉండిరి. అందులో ఒకరు, నా కంటికి ఏది, కనబడుతుందో, దానినే నేను నమ్ముతాను. కనబడని వాటిని గూర్చి నాకు నమ్మకము లేదు అనుచుండెను. ఒకరోజు విధివశాత్ ఈ మిత్రునకు కడుపులో నొప్పి వచ్చినది. అతడు తన రెండవ మిత్రునితో, మిత్రమా ! నాకు కడుపులో చాలా నొప్పిగా నున్నది. నేను పాఠశాలకు వెళ్లలేను. భరింపరాని నొప్పి వస్తున్నదని బాధతో చెప్పెను. రెండవ మిత్రుడు సహజముగా నవ్వుచు, మిత్రమా ! నీవు పాఠసాలకు ఇష్టము లేక వెళ్లక పోతె వెళ్లకు. అంతేకాని నాతో కడుపులో నొప్పి వస్తున్నదని అబద్ధము ఎందుకు చెప్పుచున్నావు. నొప్పి అంటే ఏమిటి ? అది ఎట్లు ఉంటుంది ? అది నాకు కనబడుత లేదు గదా ? నేను నమ్మే దెట్లు అని అనెను. నాకు భరింపరాని నొప్పి వస్తున్నది. నీకు వేళాకోలముగా నున్నదా ? నేను అనుభవించె నొప్పి నీకంటికి ఎలా కనబడుతుంది ? అని చిరాకుగా సమాధా నము చెప్పెను. మిత్రమా ! నీకు ఇప్పుడు అనుభవముతో అర్థమయ్యే ఉంటుంది.

లోకములో కంటికి కనబడని సత్తాత్మిక తత్వములు చాలా ఉన్నవి.

మిత్రులారా ! రూపము కన్నులకు సంబంధిం చిన విషయము. రూపములను కన్నులతోనే చూడగలము. శబ్దము చెవులకు సంబంధించిన విషయము. గందము వాసన ముక్కుకు సంబంధించిన విషయము. రసము నాలుకకు సంబంధించిన విషయము. స్పర్శ జ్ఞానము చర్మమునకు సంబంధించిన విషయము. ఆయా విషయములు ఆయా ఇంద్రియములు గ్రహించును. ఒకదాని విషయమును మరొక ఇంద్రియము గ్రహింపజాలదు. పరమాత్మ తత్వము ఇంఅరదియములకు విషయము కాదు. ఇంద్రియము లేవియు పరమాత్మ తత్వమును గ్రహింపజాలవు. ఇది ఇంద్రియా తీతమైనది. అంతేకాదు. మనస్సు బుద్ధి అను అంతరేంద్రియములు గూడా పరమేశ్వరుని గ్రహింప జాలవు. ఆ పరమాత్మ కేవలము ఆత్మకు విషయము. ఆత్మ మాత్రమే పరమేశ్వరుని గ్రహించి, అనుభూతి, అనుభవమును పొందును. నిర్మల నిరావరణ అచంచల ఆత్మ యందు మాత్రమే పరమేశ్వ రుని సుభోదక అనుభవము కలుగును.

కొందరు మిత్రులకు మరొక సందేహము కలుగుచున్నది. అదేమనగా, ఈశ్వరుని అస్తిత్వ మును అంగీకరించుచున్నాము. కాని, అతనికి ఆకార రూపములో, కాళ్లు-చేతులు ఇతర అవసరముల అవయవములు ఏవి లేవు కదా ? అతడు ఈ ప్రపంచ పదార్థములను ఎట్లు తయారు చేసినాడు ?

మిత్రులారా ! ఇచ్చట మనము ఒక విషయ మును బాగా గుర్తు పెట్టు కొనవలెను. కాళ్ల-చేతులు మరియు ఇతర బాహ్య అవయవము లన్నియు మన శరీరమునకు బయటి అవసర ముల కొరకే పనికి వచ్చును. కాని శరీరము లోపలి పనులకు ఇవి ఏమి పని చేయవు. మనము ఒక పుస్తకమును ఎత్తవలసినపుడు దానినిచేతితో ఎత్తెదము. కాని, చేతినే ఎత్త వలసి వచ్చినప్పుడు ఆ చేతిని, రెండవ చేతితో ఎత్తె దమా ? మనము మన తలను తిప్పవలెనన్న, కండ్లు మూయవలె నన్నను, కన్నులు తెరువ వలెనన్నను, ముక్కుతో వాసన చూడవలె నన్నను, కాళ్లతో నడువ వలెనన్నను, మనస్సుతో సంకల్పముచేసి, బుద్ధితో విచారించి చేయు దుము. ఈ పనులన్నియు చేతులు లేకుండగనే చేయుగలము ఎందుకనగా మన శరీరములో వ్యాపించి యున్న ఆత్మ తత్వము ఈ అవయవము లతో, గతిని కలిగించును. అది ఇవన్ని అవయవ ములలో వ్యాపించి యున్నది. అదే విధముగా పరమ పిత పరమేశ్వరుడు సంపూర్ణ సృష్టిలో వ్యాపించి యున్నాడు. కావున అతనికి సృష్టి నిర్మా ణము కొరకు ఈ బయటి అవయవ ములు అవసరము లేదు. **"ఈశావాస్య మిదం సర్వం"** ఈ వేద మంత్రార్థము, ఈశ్వరుడు సర్వవ్యాప కుడు, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు మరియు నిరాకారుడని ప్రతిపాదించు చున్నది.

మిత్రులారా ! సజ్జనులారా ! ప్రకృతి-జీవాత్మ పరమాత్మ ఈ మూడు శాశ్విత సత్తా కలిగిన తత్వములు ఉన్నావని ఇంత వరకు మనము తెలిసి కొనినాము. ఈ మూడు లేకుండా లోకములో ఏ కార్యము జరుగదు. అయితె ఈ మూడింటిలో అంతరవే మున్నది ? ఈ మూడు పరస్పరము ఏ విధముగా సంబంధము కలిగి యున్నవి ? వాటి ఉపయోగమేమి, తెలుసు కొన వలయును.

ఈ మూడు కూడ సత్తా కలిగిన సత్ పదార్థ ములు. ఈ మూడింటిలో ప్రకృతి విశేషమేమ నగా, ఇది సత్ పదార్థము. ఇది సత్ పదార్థము తోపాటు చిత్ కూడా కలిగి యున్నది. జీవాత్మ సత్+చిత్‌గా నున్నది. ఇందు చైతన్యత-ఇచ్ఛా- ద్వేషము-జ్ఞానము-ప్రయత్నము-సుఖము- దుఃఖము యొక్క అనుభూతి అనుభవ విశేషత కలదు. పరమాత్మలో, జీవాత్మకన్న మరొక విశేషత "ఆనందము" ఉన్నది. అనగా పరమే శ్వరుడు సత్+చిత్+ఆనందస్వరూపుడు. అని తెలియ చున్నది.

**ఓమ్ ఉద్వయం తమ సస్పరిస్వః పశ్యంత ఉత్తరం । దేవం దేవత్రా సూర్యము గన్మ జ్యోతి రుత్తరమ్ ॥** -యజు. 33-54

వైదిక సంధ్య ఉపస్థాన మంత్రములో ఈ ప్రథమ మంత్రము, ఈశ్వర-జీవ-ప్రకృతి. ఈ మూడింటి అంతరములను చాలా సుందరముగా వర్ణించబడినది. మంత్రములో మూడు శబ్దములు న్నవి. 1) సత్, 2) ఉత్తరము, 3) ఉత్తమం. అనగా ప్రకృతి సత్-జీవాత్మ-ఉత్తరం మరియు పరమాత్మ ఉత్తమమ్‌గా శ్రేష్ఠత కలిగి యున్నవి. ప్రకృతి (Good), జీవాత్మ (better), పరమాత్మ (best)

ఔను ప్రకృతి కూడా శ్రేష్ఠమైనది. ఇది చెడ్డది నికృష్టమైనది కాదు. విడువ దగినది కాదు. కొందరు అనుకొనుచున్నట్లు ఈ ప్రకృతి మాయ లేక మోసము కాదు. ప్రకృతి మాత వంటిది. దీనిని ఈ విధముగా నిందించుట సరియైనది కాదు. పరమేశ్వ రుడు-ప్రకృతి-పరమాణువులతో అత్యంత మనోహరమైన సృష్టిని రచించి, జీవాత్మలకు అన్నాది ఆహార పదార్థములతో తృప్తి కలిగించుచున్నాడు. జీవాత్మ ప్రకృతి కన్న శ్రేష్ఠ మైనది. పరమేశ్వరునిలో ఆనంద గుణము విశేషముగా నున్నది. జీవాత్మలో ఆనందము తక్కువగా నున్నది. కావున జీవాత్మపరమా త్మను ఆశ్రయించి అతనిలోని ఆనందమును అనుభవిం చుటకు నిరంతరము ప్రయత్నించ వలెను. జీవాత్మకు ఆనందము మరియు శాంతి అవసరము. ఈ గుణములు ఈశ్వరుని యందే ఉన్నది.

మిత్రులారా ! మాతలారా ! ఈశ్వరుడు ఎచ్చటో ఒక చోట విశేష స్థానమందు కలదని భావించు కొనుచున్నారు. కొందరు నాల్గవ ఆకాశముపైన, మరికొందరు ఏడవ ఆకాశము పైన మరికొందరు క్షీరసాగర మందు శయనించి యున్నాడని చెప్పుచు న్నారు. కొందరు నిరాకా రుడు న్యాయకారి యైన ఆ పరమేశ్వరునికి వివిధ రూపములను కల్పించి నానా విధ రూపములలో చిత్ర విచిత్రముగా మూర్తులను తయారు చేసి, వస్త్రములలో చిత్ర విచిత్రముగా మూర్తులను తయారు చేసి,

వస్త్రములతో అలంకరించి, బంగారు కిరీటములను వజ్రవైడూర్య ఆభరణ ములను ధరింపజేసి ఆరాధన సమారాధన భోగ ప్రసాదములతో ఒక సజీవ మానవునికి వలె తినిపించి త్రాగించుటకు ప్రయత్నము చేయుచు న్నారు. ఆ చేతన విగ్రహమునకు ముందు చేతులు జోడించి, వివిధ కోరికలను తీర్చుమని ప్రార్థిం చుచున్నారు. అంతేకాదు మా కోరికలు నేరవేర్చినచో మీకు బహుమతులు ఇవ్వగలమని ఆశ చూపించు చున్నారు. ఆహా ! బుద్ధి జీవులకు ఎంతటి అజ్ఞానము అవరించినది !

ఈశ్వరుడు సచ్చిదానంద స్వరూపుడు-నిరాకారుడు-సర్వశక్తిమంతుడు-దయాళువు-ఆజన్మ నిర్వికారుడు. అనాది అనుపముడు-సర్వాధా రుడు-అమరుడు-అభయుడు-నిత్యుడు పవిత్రుడు మరియు సృష్టికర్త. ఈశ్వరుడు ఒక్కడే జీవాత్మలు అనేకములు-ఈశ్వరుడు సర్వజ్ఞుడు. జీవాత్మ అల్పుడు-ఈశ్వరుడు విభుడు-జీవాత్మ అణు-ఈ విధముగా ఈశ్వర జీవాత్మలో నర నారాయణ భేదమున్నది.

ఓ నా ఆత్మ స్వరూపులారా ! నీవు నీ అత్మ గౌరవాన్ని తెలుసుకో ! పరమాత్ముడు నీ బంధువు. **"సనోబందుర్జనితా"** మరియు నీ సఖుడు. **"సయూజా సఖయా"** ఘనిష్ట మిత్రుడు. నీవు ఈ సఖుని ఆదర్శముగా యెంచుకొని ప్రకృతి ఫలములను కర్మాను సారము అనుభవింపుము. కాని వాటి యందు ఆసక్తి మమకారము పెంచుకొ నవద్దు. **"త్యక్తైన భుంజీథా"** అతని వలన ప్రవత్త మైన భోగములను త్యాగపూర్వకముగా అనుభ వించు. **"సంయమః ఖలు జీవనం"** సంయ మమే జీవనము మరియు అదే జీవన కళ.

జీవాత్మ ఒక యాత్రికుడు. అతని యాత్ర యొక్క లక్ష్యము ఆనందస్రోత శాంతి ధామ పరమాత్ముని ప్రాప్తి. కాని ఈ యాత్ర కొరకు సాధనములు కావలెనుగదా ! ఈ శరీరము ఈ ఇంద్రియములు, ఈ ధనము-ఈ వైభవము-ఈ సంపూర్ణ ప్రకృతి. ప్రకృతి జన్య పదార్థము లన్నియు జీవాత్మ యాత్రకు సాధనములు. కఠోపనిషత్ ఋషి ఈ విధముగా చెప్పెను.

**"ఆత్మానం రథినంబిద్ది శరీరం రథమేవతు ।**
**బుద్ధింతు సారథిం బుద్ది మనః పగ్రహమేవచ॥**
**ఇంద్రియాని హయ హయనాహుర్విష యాంస్తు షే గోచరాన్ । ఆత్మేద్రియ మనోయుక్తం భోక్తెత్యా హుర్మనీషినః ॥**

ఈ శరీరం-ఇంద్రియములు-బుద్ధి-మనస్సు ఇవన్నియు సాధనములు, రథికుడైన ఆత్మ ప్రియతమ ప్రభువును చేరుట లక్ష్యమైయున్నది. మన ఈ శరీరము దైవదత్తమైన నావ-నౌక-ఈ భవసాగమును దాటి భగవంతుని వొడిలో చేరు టకు దివ్య సాధనములు-అదే విధముగ మన పరవా రము-మన సమాజము-మన రాష్ట్రము ప్రభంవుకు-ప్రియమ్మైన ఈ సంపూర్ణ విశ్వబ్రహ్మం డము మన యాత్ర-లక్షము చేరుటకు అత్యధిక సాధనములు. ఈ యాత్రలో విభిన్నములైన మజిలీలున్నవి. విశ్రాంతి స్థలములున్నవి. యాత్రి కుడైన జీవాత్మకు నూతన శక్తిని ప్రధానము చేయు ఈ సంసారిక కర్తవ్య కర్మలు జీవాత్మకు బంధన ములు కాకూడదు. ఇవి బంధన ములు ఎప్పుడు కాగలవనగా, యెప్పుడైతె జీవుడు తన సాధనము లనే సాధ్యమనే భావము కలిగి యుండునో, అప్పుడు అవి బంధనములు అగును. నదిని దాటి వొడ్డునకు చేరుటకు నావ సాధనము. కాని, మనము నావ యొక్క అందమునకు లోబడి అందులో కూర్చొని దానియందు ఆసక్తి పెంచు కొనినచో, ఆ నావ మనలను నది దాటించ లేదు. అప్పుడు ఆ నావయే మన పురోగమ నమునకు బంధకము కాగలదు. మనము లక్షము చేరుకొన లేము. ఈ దోషము నావది కాదు. ఇది మన ఆసక్తి మమకారముది. దోషము ప్రపంచ పదార్థ ములది కాదు. ఈ పగార్థములు మన ఉపయో గము కొరకు లభించినవి. సాధన రూపములో ఉపయో గించు కొనుటకు ఇవి లభించినవి. వాటిని మనము ఉపయోగించు కొనవలెను. కాని ఇచ్చట మనము వేదమాత యొక్క సందేశమును మరువ వద్దు.

**"త్యక్తేన భుంజీథా"** త్యాగపూర్వకముగా అనుభవించ వలెను. నావ మనకు లభించినది ఉపయోగించుకొని విడిచి పెట్టుట కొరకు అనగా ప్రపంచ పదార్థ ములను అనుభవించు, కాని దాని యందు లగ్నమై అదే సాధ్యముగా భావించ కూడదు. దానిని పరిమిత సీమలో అనుభవించి త్యాగ భావముతో విసర్జించవలెను. ఈ త్యాగము మరియు భోగముల సమన్వయమే, జీవనము యొక్క జీవించె కళ, మన భోగవే యోగరూపము కావలెను. యజ్ఞమయము కావలెను. ఈ తత్వ జ్ఞానమును మనకు వేదమాతయే తెలుపుచున్నది. వేదమాత తన అమృత పుత్రుడైన మానవునకు జీవనకళను నేర్పుచు ఉపదేశించినది. **"మాగృదః కస్య సిద్ధనం"** ఓ నా ప్రియమైన పుత్రా ! నీవు లోభివి కావద్దు. సంయమమును విడువ వద్దు. యెవరి అధికారమును బలవంతముగా లాగు కొనవద్దు. మరొక మాట ! బాగా గుర్తుంచు కొనుము. నీ వద్ద ఏదైతే ఉన్నదో విద్యా-బలము ఐశ్వర్యము ఇవన్నియు నీవు కావు. **"కస్యసిద్ధనం"** ఇవి యన్నియు సుఖస్వరూపుడైన పరమేశ్వరు నివి. కావున అతని వస్తువులను, అతని చరణ ముల యందు అర్పించుచు ఒక విధమైన అలౌకిక ఆనందమును అనుభవింపుము. **"ఇదన్నమమ"** ఇది నాది కాదు. ఇది నా-ప్రభు వుది. ఇటువంటి భావనయే యజ్ఞమయ భావన. **"అయం యజ్ఞో విశ్వస్యనాభిః"** ఈ యజ్ఞ భావనయే విశ్వ చక్రము యొక్క నాభి. ఈ యజ్ఞ మయ జీవనమే జీవన కళా రహస్యము. ఈ యజ్ఞ జీవనమును మన నిజ జీవితములో ప్రతి ష్టించు కొనవలెను. జీవన కళను మనము మన పరివారిక, సామాజిక, రాష్ట్రీయ మరియు విశ్వజీవనములో ఉపయోగించు కొనవలెను. దాని వలన శ్రేష్ట ప్రకృతి సాధానములు శ్రేష్టతర జీవాత్మకు గౌరవ మును ప్రసాదించును.

**ఓమ్ శమ్**

# "వేదేషు సర్వా విద్యాః సంతి మూలోద్దేశ్యతః"

స్వనామధన్యుడు, వేదాచార్యుడు మహర్షి దయానంద సరస్వతీ "వేదేషు సర్వా విద్యాః సంతి మూలోద్దేశ్యతః" అను దివ్యతత్త్వాన్ని చాటినాడు. ప్రాచీన ఋషుల, మునుల పరంపర ద్వారా, వారి రచనల ద్వారా ఈ విషయము ప్రాచీన కాలము నుండియే ప్రసిద్ధము.

"భూతం భవ్యం భవిష్యం చ సర్వం వేదాత్ ప్రసిద్ధ్యతి" అను మనుమహర్షి వాక్యములే ఇందుకు ప్రమాణము. ప్రాచీన గ్రంథాలలో ఇందుకు విరివిగా ప్రమాణాలు లభించును. సమాజ తంత్రము, రాజ తంత్రము, అర్థ తంత్రము, యంత్ర తంత్రము, విమాన విజ్ఞానము, భౌతిక విజ్ఞానము, రసాయన తంత్రము, ఆయుర్వేదము, ధనుర్వేదము, గంధర్వ వేదము, గణిత శాస్త్రము, జ్యామితి, జ్యోతిష శాస్త్రము, ఖగోళ శాస్త్రము మున్నగు సమస్త విజ్ఞానముల మూల సూత్రములు వేదములలో ప్రతిపాదింపబడినవి. ఈ విషయమును వైదిక విద్వాంసులు ప్రాచీన కాలము నుండియే పరంపరగా నెఱుగుదురు. ఆస్తికులందరు దీనిని అక్షుణ్ణముగా విశ్వసించుచున్నారు. వేదముల నిదే దృష్టతో పరిశీలించుట కిది ప్రతి ఆలోచనాపరుని ప్రేరేపించును. అట్లు పరిశీలించినచో వేదములోని నిగూఢతమ విజ్ఞాన రత్నములు లభించును. వాటి తేజోమయ కిరణాలు మానవ జీవితమును అలంకరించుటకు సహాయపడును. ఈ దృష్టితో ఆలోచించుట వలన వేదములో గనిపించిన విద్యుత్ విజ్ఞానము విషయమున కొద్దిగా వ్రాయ సాహసించుచున్నాను. విద్వాంసులు ఈ విషయమున ఇంకను పరిశోధించగలరని ఆశించుచున్నాను.

సంస్కృత సాహిత్యములోను, సాధారణ సాహిత్యములోను విద్యుత్తుకొరకు అనేక శబ్దాలు వాడబడినవి. ఉదాహరణకు చలా, చంచలా, తడిత్, విద్యుత్, జ్యోతి, ఇంద్ర, అప్సరా మొదలగునవి. దీనివలన ప్రాచీన కాలమున, జనులకు విద్యుత్తు అజ్ఞానముగాలేకుండె నని, తెలిసియేయుండె నని స్పష్టమగుచున్నది. అది మేఘములోని మెఱుపే కావచ్చును. మేఘముల రాపిడివల్ల ఉత్పన్నమగు విద్యుల్లత గురించి గూడ వారెఱిగియుండి.

**వినా వాతం వినా వర్షం విద్యుత్ప్రపతనం వినా । వినా హస్తికృతాన్ దోషాన్ కేనేమౌ పాతితౌ ద్రుమౌ ॥**

అద్యనాటక కర్త భాసుడు "మధ్యమ వ్యాయోగ" మను సుప్రసిద్ధ నాటకములో తడిత్ శబ్దము ద్వారా విద్యుత్తును పరిచయము చేసినాడు.

**తరుణ రవి కిరణ ప్రకీర్ణకేశో భ్రుకుటిపటోజ్జ్వల పింగలాయతాక్షః । సతడిదివ ఘనః సకంఠసూత్రో యుగనిధనే ప్రతిమాకృతిర్హరస్య ॥**

ఇచట "సతడిదివ ఘనః" అనెడి శబ్దము ఆలోచింపదగియున్నది. ఇట్లే కవి కులగురువగు కాళిదాసు గూడ 'మేఘదూత'లో

"మా భూదేవం క్షణమపి ద తే విద్యుతా విప్రయోగః"

అని పేర్కొన్నాడు "ఇందు విద్యుతా విప్రయోగః" అనెడి శబ్దములు గమనింపదగియున్నవి. ఉపనిషత్తులలో గూడ "నేమా విద్యుతో భాతి కుతోऽయమగ్నిః" మొదలగు అనేక చోట్ల 'విద్యుత్తు' ప్రతిపాదనగలదు. వేదాలలో అడుగడుగున 'విద్యుత్తు' ప్రయోగము కాననగును

ఋగ్వేదములో 'అచ్ఛావదేతి' దశ ఋచలు గల సూక్తములో "ప్రవాతా వాంతి పాతయంతి విద్యుతః" అను వర్ణన గలదు. విస్తార భయమున వివరముగా వ్రాయుట లేదు. సంకేత మాత్రము సరిపోగలదు. ఇంతటితోనే మన ప్రాచీనులు శబ్దమును, దాన్ని్ధ్రమును బాగుగా నెఱిగినవారని తెలియును. దివ్యశక్తి సంపన్నమైన ఈ విద్యుత్తును వశపరచుకొని మానవాధీన మొనర్చు విధానమును యజుర్వేదములోని దిగువ మంత్రము ఉపదేశించుచున్నది.

**వైశ్వానరోऽ దబ్ధస్తమోసాऽ అగ్నిర్నః పాతు దురితాదవద్యాత్** ॥ యజు. 4-15 ॥

ఈ మంత్ర భాగము నుండి అగ్ని విద్యుత్తుల ప్రకరణము ప్రార్భమై దిగున మంత్రముల వరకు కొనసాగుచున్నది.

**త్వమగ్నే వ్రతపాऽ అసి దేవऽ ఆమర్త్యేష్వా । తం యజ్ఞేష్వీడ్యః రాస్వేయత్సోమా భూయో భర దేవోనః సవితా వసోర్దాతా వస్వదాత్** ॥యజు. 4-16॥

**ఏషాతే శుక్రతనూరేతద్వర్చస్తయా సంభవ భ్రాజం గచ్ఛ । జూధసి ధృతా మనసా జుష్టా విష్ణవే** ॥ యజు. 4-17 ॥

**తస్యాస్తే సత్యసవనః ప్రసవే తన్వోయంత్రమశీయ స్వాహా శుక్రమసి చంద్రమస్యమృతమసి వైశ్వదేవమసి** ॥ యజు 4-18 ॥

**చిదసి మనాసి ధీరసి దక్షిణాసి క్షత్రియాసి యజ్ఞియా స్యదితిరస్యుభయతః శీర్ష్ణీ । సా నః సుప్రాచీ సుప్రతీచ్యేధి మిత్రస్త్వా పది బధ్నీ తాం పూషాధ్వన స్పాత్వింద్రాయాధ్యక్షాయ ॥** ॥ యజు 4-19 ॥

ఈ మంత్రముల దేవత "అగ్ని మరియు వాగ్విద్యుత్తు". మంత్రములో ప్రతిపాదించపబడిన విషయమే దేవత-"యా తేనోచ్యతేసా దేవతేతి". పై మంత్రములలో అగ్ని మరియు విద్యుత్తు వర్ణన గలదు. అగ్నివలెనే విద్యుత్తు గూడ వ్యాపకము. సామాన్య సూక్ష్మ దృష్టితో చూచిన విద్యుత్తు, అగ్నిలో సామ్య మున్నది. విశేషముగా పరికించిన భిన్నత్వము కనబడును. కాల్చుట, ప్రకాశము రెండింటిలో సమాన గుణములే. కేవలము ఆకర్షణ, వికర్షణ గుణములు విద్యుత్తులో అధికముగా నున్నవి. ఈ విశ్వము పాంచభౌతికము. ఈ పంచ భూతములలో అగ్నియే ప్రధాన తత్త్వము. అది శక్తిశాలి, వ్యాపక గుణము కల దగుటయే అందుకు కారణము. ఇతర భూతములు ఏకదేశీయములు-స్థూలములు. ప్రథమ, ప్రధాన స్థానము అగ్నిదే. "అగ్నిర్వైదేవానాం ప్రథమః"-దివ్యశక్తి గల ఈ అగ్ని గుణముల కార్యములు దిగ్దర్శనముగా మంత్రములో తెలుపబడినవి, ఈ వైశ్వానరాగ్ని సమస్త దురితముల నుండి కాపాడునది. అట్టి అగ్ని దుష్ప్రాప్య పదార్థముల నొసగి మనను రక్షించుగాక అని ప్రార్థించబడినది.

ఈ మంత్రములలో పైన పేర్కొనబడిన విద్యుదగ్ని గుణధర్మ స్వభావములు వర్ణించబడినవి. (త్వమగ్నే వ్రతపాऽ అసి) హే అగ్నే ! నీవు వ్రతపా=నియమములను స్థాపించుదానవు, అనగా కొన్ని నియమములు కలదానవు. మొదట వానిని అర్థము చేసికొనవలయును. (తం దేవ అమర్త్యేషు యజ్ఞేష్విడ్యః)-నీవు ఈమర్త్య-మరణ ధర్మము గల-అనిత్య పక్ష తత్త్వములలో దివ్యము, పూర్ణమునై యున్నావు. శ్రేష్ఠ కర్మలలో ఈడ్యః-ఉపాసింపదగియున్నావు ఉపయోగింపదగి యున్నావు స్తుతింప దగి యున్నావు. + + + మరియు వసోర్దాతా వస్వదాత్-సమస్త విధముల సంపత్తిని, శక్తిని ఒసగుదానవు. అనగా విద్యుదగ్నిని ప్రయోగించి వివిధ సంపదలను-సమృద్ధులను పొందవచ్చును.

రెండవ మంత్రమున (ఏషా తే శుక్రతనూః ఏతద్వర్చస్తయా) సి యీ శుభ్ర ప్రకాశవంతమైన రేఖ మరియు (వర్చః) తేజస్సు, దహించు శక్తి అద్భుతమైనది. (సంభవ భ్రాజం గచ్ఛ)-నీవు ఉద్భవించి ప్రకట మగుము. (మనసా ధృతా జుష్టా చ విష్ణవే జ్యూరసి)-నిన్ను వహ్ని మత్తా ధృతము-పట్టుకొన యోగ్యము మరియు (జుష్టా)-ఉపయోగింపబడుటకు తగినట్లు చేయగల్గితిమేని ఇంక చెప్పవలసిన దేముండును ! (జూరసి) మిక్కిలి వేగవతి వగుట వలన ప్రపంచమునకెంతో కల్యాణము చేకూర్చ గలుగుదువు.

पृ. ७ का शेष

में ही समाप्त किया गया, उस स्थान पर जो कि आर्य समाज की इन प्रवृत्तियों से बहुत दूर है जिसका कि उल्लेख पुस्तक में हुआ है । यहीकारण है कि इस पुस्तक के प्रणयन में आर्य समाज के नेताओं का बहुमूल्य परामर्श भीप्राप्त नहीं किया जा सका । मेरा सतत प्रयत्न सारी समस्याओं का निर्वेयक्तिक तथा पूर्वाग्रह रहित मूल्यांकन करने का रहा है, परन्तु मैं नहीं समझता कि ऐसा करने में मैं किस सीमा तक सफल रहा हूँ । कारण स्पष्ट है । जो व्यक्ति जिस प्रसंग में जितना अधिक लिप्त हो उससे यह अपेक्षा करना कठिन होगा कि वह उतना ही निर्लिप्त होकर उस प्रसंग की आलोचना कर सके । विषय वस्तु की दृष्टि से यह ग्रन्थ अपने ढंग का प्रथम ही है तथा आगामी संस्करणों में इसे परिमार्जित किया जा सकता है, यदि यह उन लोगों का प्रशंसा भाजन बन सके जिनके कि लिए यह रचा गया है ।

पुस्तक में दिए गए वेदमन्त्र लाला गोकुलचन्द की पुस्तक Message of the Vedas तथा बाबा छज्जू सिंहकी पुस्तक The Teachings of the Arya Samaj से लिए गए हैं । मैंने इन मन्त्रों का अनुवाद वही किया है जिसे मैंने सही समझा है, यद्यपि मैं मानता हूँ कि वेदानुवाद करने के अपेक्षित गुणोंका मुझमें अभाव है । यह अनुवाद पाश्चात्य विद्वानों द्वारा किए गए अनुवाद के बहुत निकट हैं ।

मैं उन लेखकों के प्रति अपना आभार व्यक्त करता हूँ जिनके ग्रन्थों को मैंने बहुशः उद्धृत किया है तथा उन मासिक तथा अन्य पत्रों के सम्पादकों का भी आभारी हूँ जिनका मैंने प्रयोग किया है । इसके साथ-साथ में प्रो. सिडनी वेब. का भी अतिशय कृतज्ञ हूँ जिन्होंने पुस्तक की पान्डुलिपि पढ़ कर भूमिका लिखने का कष्ट किया । मैं श्री वेब तथा अबकी पत्नी का ऋणी हूँ उस उत्साह दर्शन के लिए, जिसने मुजे ग्रन्थ लिखने के लिए प्रेरित किया । इसी दम्पती ने मुझे आर्य समाज के हित की दृष्टि से इस पुस्तक को लिखने की प्रेरणा दी । मैं अपने इन मित्र को बी धन्यवाद अर्पित करता हूँ । श्री डब्लू.एफ. वेस्ट ब्रुक ने पुस्तक की पांडुलिपि को पढ़ कर अनेक मूल्यवान सुझाव दिए है उन्हें भी धन्यावाद देता हूँ ।

लंदन -लाजपतराय

अक्टूबर १३, सन् १९१४ ई.

पृ. ५ का शेष

डॉ. अंबेडकर का राजनैतिक व वैचारिक जीवन दो भागों में बाँटा जा सकता है । आज़ादी से पूर्व और आज़ादी के बाद का अंबेडकर का जीवन । उन्होंने देश की भावनाओं तथा संगठित, समान व सुदृढ़ राष्ट्र को ध्यान में रखकर संविधान का प्रारूप तैयार किया । देश के अधिकांश श्रम क़ानून अंबेडकर की ही देन हैं । कामकाजी महिलाओं को उन्होंने मातृत्व अवकाश का लाभ दिया, जिसे वर्तमान में मोदी सरकार ने १२ से बढ़ाकर २६ माह कर दिया ।

यह संतोषजनक है कि प्रधानमंत्री श्री नरेंद्र मोदी जी के नेतृत्व में केंद्र सरकार ने बाबासाहेबके सपने को साकार करने के लिए अनेक महत्वपूर्ण कदम उठाए हैं । छात्रवृत्ति से लेकर बैंकों के ऋण तक की कई योजनाएँ समाज के गरीब और वंचित वर्गों की मदद के लिए बनाई गई हैं ।

सन् १९९० में, उन्हें मरणोपरान्त भारत के सर्वोच्च नागरिक सम्मान 'भारत रत्न' से सम्मानित किया गया । भारत सहित पूरी दुनिया में १४ अप्रैल को उनकी जयंती मनाई जाती है । अगले साल २०२२ में हम आज़ादी की ७५वीं वर्षगाँठ मना रहे हैं, लेकिन आज भी डॉ. अंबेडकर द्वारा लड़ी गई समाजिक बुराइयों को पूरी तरह मिटाया नहीं जा सका है । आज भी संकीर्ण मानसिकता के लोग समुदायों के बीच नफरत फैलाते और उनसे भेदभाव करते हैं । यह विडंबना है कि इस तरहकी शिक्षा के बाद भी उन्हें कुछ लोगों ने अछूत माना । आज भीदेश में कुछ लोग अनुसूचित जाति और अनुसूचित जनजाति के लिए आरक्षण समाप्त होने का झूठा प्रचार कर रहे हैं । लेकिन, जब तक देश में सामाजिक भेदभाव समाप्त नहीं हो जाता, इस वर्ग को आरक्षण की सुविधा मिलते रहेगी । देश में सामाजिक एवं आर्थिक न्याय, सौहार्द, समानता कायम करना ही बाबा साहेब डॉ. भीमराव अंबेडकर को सच्ची श्रद्धांजलि होगी । हमारे शैक्षणिक संस्थानों को बाबासाहेब के सपनों के भारत की नींव रखनी चाहिए, क्योंकि सामाजिक असमानताओं को समाप्त करने के लिए शिक्षा ही एकमात्र हथियार है, जो अभी भी बड़ी संख्या से लगों की मानसिकता को प्रबावित करता है । डॉ. अंबेडकर जननायक थे । वह केवल दलितों के नेता नहीं है बल्कि देश के १३० करोड लोगों के नेता है, जो उनके दिलों में बसते हैं ।

# श्रद्धांजलि



## आर्य पुरोहित पं. सुशील कुमार जी का निधन

आर्य पुरोहित पं. सुशील कुमार जी का देहावसान लम्बी बीमारी के बाद में दि. ९-४-२०२१ के दिन हैदराबाद में हुआ । आप संस्कृत भाषा के अच्छे विद्वान थे । आप बंगलादेश युद्ध के समय पूर्वी बंगाल से रेफ्यूजी के तौर पर भारत में आए थे । भारत सरकार ने बंगाली भाईयों को शरण देकर अनेकों जगह क्यांप बनाकर इन्हें सहारा दिया । तेलंगाना में अदिलाबाद जिले के ईज़गाँव के परिसर प्रांत में सारे बंगाली भाईयों को सरकार ने शरण दिया था । आप दयानन्द ब्रह्म महाविद्यालय हिसार में अपना अध्ययन पूरा कर आर्य समाज के प्रचार-प्रसार अपना जीवन लगाया । आप मृदुभाषी व सौम्य स्वभाव के व्यक्ति थे । अनेकों आर्य पुरोहितों से आपका आत्मीय सम्वंध रहा है । आपकी बीमारी में ईज़गाँव सहित अनेकों लोगों ने विशेषकर उनके मित्र मण्डली ने आर्थिक सहयोग दिया । आर्य प्रतिनिधि सभा ने हार्थिक सहयोग प्रदान किया । आर्य सुशील जी की अत्येष्टि पूर्ण वैदिक विधान से सम्पन्न की गई जिसमें प्रतिनिधि सभा के उपप्रधान श्री हरिकिशन जी वेदालंकार तथा पं. प्रियदत्त शास्त्री जी ने भाग लेकर सम्पन्न करवाया । अन्य पुरोहित महानुभावों का तथा डी.ए.वी. सफिलगुड़ा के संस्कृत अध्यापकों का विशेष सहयोग रहा ।

आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना, दिवंगत आत्मा के प्रति श्रद्धांजलि अर्पित करते हुए परमपिता परमात्मा से प्रार्थना करती है कि उनकी आत्मा को सद्‌गति प्रदान कर दुःखी परिवार को कष्ट सहने का साहस दें ।

**-विठ्ठल राव आर्य** प्रधान, आर्य प्रतिनिधि सभा आ.प्र. -तेलंगाना

## प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में

# पुरोहित व सिद्धांत प्रशिक्षण शिविर

### दिनांक 24 अप्रैल 2021 से 9 मई 2021 रविवार तक

## स्थान : पं. नरेन्द्र भवन, राजमोहल्ला, नारायणगुडा, हैदराबाद

**21** वर्ष से **61** वर्ष के आयु रखनेवाले महानुभाव (पुरुष व महिलाएं व परिवार सहित) जो वैदिक सिद्धांतों की जानकारी लेने में तथा पुरोहिताई के कार्य में आसक्ति रखते हों ऐसे महानुभाव प्रतिनिधि सभा के संयोजन में आयोजित सिद्धांत व पुरोहित प्रशिक्षण शिविर में भाग ले सकते है। भाग लेने वाले महानुभाव रु. **500/-** सभा में जमा कर अपना नाम अंकित (रजिस्टर) करवा लें। पंजीकृत व्यक्ति ही शिविर में भाग ले सकते है। शिविर में भाग लेने वालों के लिए अनिवार्य होगा कि वे पूरे **15** दिन इसी कार्य के लिए सुरक्षित रख लें।

शिविर संयोजक : श्री हरिकिशन जी वेदालंकार, उपप्रधान सभा
प्रशिक्षक आचार्य : डॉ. वसुधा शास्त्री जी
श्री पं. अरविंद शास्त्री जी, आचार्य विश्वश्रवा जी
आचार्या सुमेधा जी, आचार्य प्रियदत्त शास्त्री जी
आंचार्य वेदमित्र जी, आचार्य सत्यव्रत जी व

अन्य प्रांतीय तथा राष्ट्रीय आचार्य भी प्रशिक्षण देंगे। भाग लेने वाले शिविरार्थि अपना आवश्यक सामान अपने साथ लेते आएंगे। सभी शिविरार्थियों को **24-04-2021** शनिवार सायं **07-00** बजे तक नरेन्द्र भवन पहूँचना अनिवार्य होगा। अन्य कोई भी सूचना प्राप्त करने के लिए सभा कार्यालय से या आचार्य हरिकिशन वेदालंकार जी से सम्पर्क करें।

निवेदक

| विठ्ठल राव आर्य | हरिकिशन वेदालंकार | वेंकट रघुरामुलु |
| --- | --- | --- |
| प्रधान सभा | संयोजक | मंत्री सभा |

**आर्य प्रतिनिधि सभा आ.प्र.- तेलंगाना**
महर्षि दयानन्द मार्ग, सुल्तान बाज़ार, हैदराबाद
दूरभाष : 040-24753827, 24756983, 66758707, 9703066001 E-mail : aryavithalrao@gmail.com, aryapratinidhisabhaaptelangana@gmail.com



*मलकपेट स्थित दयानंद उपदेशक विद्यालय में आयोजित श्रद्धांजलि सभा में प्रदीप जाजू, डॉ. धर्म तेजा, रामचंद्र राजू, सोमनाथ आर्य, सार्वदेशिक आर्य प्रतिनिधि सभा के मंत्री डॉ. विट्ठल राव, गुरुनारायण, रघुराम एवं सुनील वर्मा ने आर्य समाज की प्रधान स्व. जयलक्ष्मी आर्य को श्रद्धासुमन अर्पित किए।*

## శ్రద్ధాంజలి

### శ్రీమతి సుతారి వెంకటమ్మ గారి దేహావసానం



ఆర్య ప్రతినిధి ఆ.ప్ర.-తెలంగాణ అంతరంగ్ సభ్యులైన శ్రీ యస్. వెంకటరామ రెడ్డి గారి తల్లిగారైన శ్రీమతి సుతారి వెంకటమ్మ గారు 7వ ఏప్రిల్ 2021 రోజున రాత్రి 10.00 గం॥లకు మరణించారు. వారి యొక్క అంతక్రియలు 8వ ఏప్రిల్ 2021 నాడు మధ్యాహ్నం వైదిక విధానాన్ని అనుసరించి జరిగాయి. అంతక్రి యల్లో ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులు శ్రీ విఠల్ రావు ఆర్య గారు మరియు పుస్తకాధ్యక్షులు శ్రీ జొన్నల బసిరెడ్డి గారు పాల్గొన్నారు. స్థానిక ఆర్య సమాజ నాయకులు శ్రీ ఎం. కృష్ణ భగవాన్ (సభ ఉపమంత్రి), శ్రీ సుఖదేవ్ ఆర్య, శ్రీ కె. నారాయణ, పం. రామచరణ్ తదితరులు పాల్గొన్నారు. అంతక్రియల్లో భారీ సంఖ్యలో బంధువులు, మిత్రులు, పురప్రముఖులు పాల్గొన్నారు. ఆర్య ప్రతినిధి పక్షాన ప్రతినిధి సభ కీ॥ శే॥ వెంకటమ్మ గారికి వినమ్ర శ్రద్ధాంజలి. భగవంతుడు వారికి సద్గతిని ప్రసాదించాలని మరియు కుటుంబ సభ్యులకు ధైర్య సాహసాలు ప్రసాదించాలని పరమాత్మునితో ప్రార్థన.

–విఠల్ రావు ఆర్య, ప్రధాన్ సభ

# जल्दी ही वेब पोर्टल लाञ्च होगा आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना का

आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना अपने सारे कार्य-कलापों को डिज़िटलाईज़ करने का निश्चय किया है । सभा का वेब पोर्टल बहुत जल्दी ही लाञ्च होगा । यह पोर्टल प्रान्त से सम्बधित सभी आर्य समाजों की, विद्वान व पुरोहितों की, गुरुकुलों की व अन्य संस्थाओं (पाठशालाएं आदि) की जानकारी देगा अतः ऑनलाइन से (वाट्सऐप से लिंक भेजा जाएगा) सभी महानुभाव व संस्थाएँ अपना-अपना विस्तृत विवरण दें । यू-ट्यूब चॉनल भी प्रारम्भ होने जा रहा है । अधिक से अधिक व्यवहार ऑनलाईन द्वारा किया जाएगा । चूंकि यह चॉनल और वेब विश्वस्तरीय होगा अतः सभी महानुभाव इस ओर ध्यान दे और विवरण भी दें ।

# త్వరలో ఆర్య ప్రతినిధి ఆ.ప్ర.-తెలంగాణ యొక్క వెబ్‌పోర్టల్ మరియు యూ ట్యూబ్ చానల్ ప్రారంభం

ఆర్య ప్రతినిధి సభ తన కార్యకలాపాలను డిజిటలైజ్ చేయుటకు నిశ్చయించినది కావున అతి త్వరలోనే వెబ్‌పోర్టల్ మరియు యూ ట్యూబ్ చానల్ ప్రారంభం కాబోతున్నది. దీనిని ఆర్య సమాజాలు, పురోహితులు, ఆచార్యులు మరియు గురుకులాలు, పాఠశాలలు కోరిన వివరణను ఆన్‌లైన్ ద్వార సమర్పించి ఉపయోగించుకోవచ్చును. లింక్‌ను తమరి వాట్సప్‌కు పంపించుచున్నాము. ఇది రాను-రాను గ్లోబల్ వెబ్‌పోర్టల్‌గా మారబోతున్నది కావున అందరూ దీనిని ఉపయోగించు కోవాలని మనవి.

# आर्य समाज का मनाया गया स्थापना दिवस

## दो पुस्तकों का किया हुआ लोकार्पण



**पं. नरेन्द्र भवन में आर्य प्रतिनिधि सभा, आप्र.-तेलंगाना के तत्वावधान में आयोजित आर्य समाज के १४६वें स्थापना दिवस कार्यक्रम का दृश्य ।**

आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में पं. नरेन्द्र भवन में आर्य समाज का १४६वाँ स्थापना दिवस मनाया गया ।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, अवसर पर हैदराबाद आर्य सत्याग्रह के प्रथम अधिनायक महात्मा नारायण स्वामी द्वारा लिखित 'कर्तव्य दर्पण' व डॉ. किशोरीलाल व्यास कृत 'युग द्रष्टा स्वामी दयानंद' पुस्तक का लोकार्पण आचार्य आनंद प्रकाश (आर्य शोध संस्थान, अलियाबाद, मेड़चल) द्वारा किया गया । गौरतलब है कि आचार्य आनंद प्रकाश ने पिछले ५० वर्षों में संस्कृत भाषा के अनेक ग्रंथों की रचना की । हाल में आचार्य आनंद प्रकाश ने १०५५ पृष्ठों के 'आयुर्वेद निर्वचन कोष' ग्रंथ का लेखन और प्रकाशन किया । अवसर परग्रंथ का भी लोकार्पण किया गया । डॉ. किशोरीलाल व्यास (पूर्व अध्यक्ष हिन्दी विभाग, उस्मानिया विश्वविद्यालय) ने अपनी पुस्तक में संक्षिप्त में स्वामी दयानंद जी के जीवन पर प्रकाश डाला है । इसके अलावा आर्य समाज, लालागुड़ा के सौजन्य से प्रकाशित आचार्य विश्वश्रवा द्वारा अनुवदित गोकरुणानिधि तेलुगु संस्करण का लोकार्पण किया गया ।

कार्यक्रम में आचार्या नीरजा व आचार्य भवभूति ने अपने विचार व्यक्त किए । आचार्य आनंद प्रकाश ने अपने संबोधन में कहा कि आयुर्वेद में अनेक विभाग है । यह विश्व का एक अद्भुत चिकित्सा ग्रंथ है । संपूर्ण ग्रंथ संस्कृत में है । भविष्य में इसका हिन्दी में अनुवाद किया जाएगा । आचार्या नीरजा ने कहा कि भारतीय परम्परानुसार गुरुकुलीय शिक्षा प्रणाली बहुत ही आवश्यक है । कार्यक्रम की अध्यक्षता सभाके प्रधान विट्ठल राव आर्य की । सभा के मंत्री वेंकट रघुरामुलू ने सभी का स्वागत किया उप-प्रधान हरिकिशन वेदालंकार ने सभी का आधार जताया । शांति पाठ के साथ कार्यक्रम का समापन हुआ ।

Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 18-04-2021 Registered-Reg. No. HD/783/2021-23 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్షపత్రిక
Editor : Sri Vithal Rao Arya, M.Sc., LL.B., Sahityaratna.
Arya Pratinidhi Sabha A.P.-Telangana, Sultan Bazar, Hyderabad-500095.
Phone No. : 040-66758707, 24753827, Fax : 040-24557946.
Annual Subscription Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ

To,

### ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర. - తెలంగాణ ఆధ్వర్యంలో

# పురోహిత
## మరియు
# సిద్ధాంత ప్రశిక్షణ శివిరము

**తేది 24 ఏప్రిల్ 2021 నుండి 9 మే 2021 ఆదివారము వరకు**

**స్థలము : పం. నరేంద్ర భవన్, రాజమొహల్లా, నారాయణగూడ, హైదరాబాద్.**

వయస్సు 21 నుండి 61 సంవత్సరములు గల వారు ఈ శివిరములో పాల్గొన వచ్చును. శివిరములో పాల్గొనే వారు స్త్రీ, పురుషులు మరియు కుటుంబము గల వారు ఉండ వచ్చును. ఆర్య ప్రతినిధి సభ ఈ శివరమును ప్రత్యేకంగా నిర్వహించుచున్నది కావున ఆసక్తి గలవారు ప్రతి వ్యక్తి **రూ॥ 500/-** సభ కార్యాలయంలో చెల్లించి తమ పేరును నమోదు చేసుకో గలరు. పేర్లను నమోదు చేసుకున్న వారు మాత్రమే శివిరములో పాల్గొనుటకు అర్హులు. శిబిరంలో పాల్గొను వారు 15 రోజులు శిబిర స్థానంలోనే అనివార్యముగా ఉండవలసి ఉంటుంది. కావున అవసరమైన వస్తువులను తమ వెంట తెచ్చుకోగలరు.

| | |
|---|---|
| శిబిర సంయోజకులు | : శ్రీ హరికిషన్ జి వేదాంలంకార్, ఉపప్రధాన్ సభ |
| ప్రశిక్షక ఆచార్యులు | : డా॥ వసుధా శాస్త్రీ గారు |
| | శ్రీ పం. అరవింద్ శాస్త్రీ గారు, ఆచార్య విశ్వశ్రవః గారు |
| | ఆచార్య సుమేధ గారు, ఆచార్య ప్రియదత్త్ శాస్త్రీ గారు |
| | ఆచార్య వేదమిత్ర గారు, ఆచార్య సత్యవ్రత్ గారు |

ప్రాంతీయ, ఇతర ప్రాంత్రీయ మరియు జాతీయ ఆచార్యులు ప్రశిక్షణ ఇవ్వగలరు. శిబిరములో పాల్గొను వారు అనివార్యమైన వస్తువులతో తేది 24-4-2021 శనివారము సాయంత్రం 7-00 గం॥ల వరకు పం. నరేంద్ర భవన్, రాజమొహల్ల చేరుకోగలరు. ఇతర సమాచారం కొరకు సభ కార్యాలయమును మరియు ఆచార్య హరికిషన్ వేదాలంకార్ గారితో సంప్రదించగలరు.

భవదీయ

| విఠల్ రావు ఆర్య | హరికిషన్ వేదాలంకార్ | వెంకట రఘురాములు |
|---|---|---|
| ప్రధాన్ సభ | సంయోజకులు | మంత్రి సభ |

## ఆర్య ప్రతినిది సభ ఆ.ప్ర. -తెలంగాణ

మహర్షి దయానంద మార్గ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.
ఫోన్ : 040-24753827, 24756983, 66758707, 9703066001, E-mail : aryavithalrao@gmail.com

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR.
*Editor* : Sri Vithal Rao Arya • E-mail : acharyavithal@gmail.com, Mobile : 09849560691.
సంపాదకులు : శ్రీ విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ, ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర. -తెలంగాణ, సుల్తాన్ బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, E-mail : acharyavithal@gmail.com
संपादक : श्री विट्ठल राव आर्य, प्रधान सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स, चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशक : आर्य प्रतिनिधि सभा, आं.प्र. -तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद-500 095.